హరీశ్‌రావును కలిసిన ఎమ్మెల్సీ

మాజీ మంత్రి హరీశ్‌రావుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎమ్మెల్సీ రవీందర్‌రావు

మహబూబాబాద్ రూరల్, జూన్ 3 : మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు పుట్టిన రోజు సందర్భంగా ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు సోమవారం హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. హరీశ్‌రావుకు పుష్పగుచ్ఛం అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకుడు మంగళంపల్లి కన్న ఉన్నారు.

మానసతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్

బాలికకు ఎమ్మెల్సీ సత్యవతి పరామర్శ

కురవి, జూన్ 3 : అమ్మను కోల్పోయి అనాథగా మారిన బాలిక మానసను సోమవారం మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్ పరామర్శించారు. రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు. రాష్ట్ర శిశు విహార్ సెక్రటరీ వాకాటి అరుణ, కలెక్టర్, ఎస్పీతో ఫోన్‌లో మాట్లాడారు. హైదరాబాద్ శిశువిహార్‌లో అన్ని వసతులు కల్పిస్తామని, మంచిగా చదువుకోవాలని మానసను కోరారు. కురవి మండల నమస్తే తెలంగాణ రిపోర్టర్ సంగెం నాగరాజు తల్లి సంగెం లక్ష్మీవీరమ్మ (76) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. సత్యవతి రాథోడ్ ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఆమె వెంట జడ్పీ చైర్‌పర్సన్ అంగోత్ బిందు, నాయకులు గుగులోత్ రవి నాయక్, ఐలి నరహరి, బాదె నాగయ్య, బోడ శ్రీను, గుగులోత్ నెహ్రూనాయక్, పాల్గొన్నారు.

జీపీ కార్మికుల వేతనాలు విడుదల చేయాలి

మహబూబాబాద్ రూరల్, జూన్3: గ్రామ పంచాయతీల్లో విధులు నిర్వర్తిస్తున్న జీపీ కార్మికుల వేతనాలను వెంటనే విడుదల చేయాలని జీపీ వర్కర్స్ యూనియన్ (జీపీడబ్ల్యూయూ) రాష్ట్ర అధ్యక్షుడు కొత్తపల్లి రవి కోరారు. యూనియన్ సభ్యులు సోమవారం జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆరు నెలలుగా జీపీ కార్మికులకు వేతనాలు రాక ఇబ్బంది పడుతున్నారని, కుటుంబ పోషణ కోసం చేస్తున్నట్లు చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన వారే అధికంగా పని చేస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి వేతనాలు మంజూరు చేయాలని కోరారు. భాస్కర్‌రెడ్డి, సంపత్, పుల్లయ్య, ప్రసాద్ పాల్గొన్నారు.

డీపీవో హరిప్రసాద్‌కు వినతిపత్రం అందిస్తున్న జీపీ వర్కర్స్ యూనియన్ సభ్యులు

తూములకు మరమ్మతు చేయించాలి

ఇనుగుర్తి, జూన్ 3 : ఇనుగుర్తి మండల కేంద్రంలోని చెరువుల తూములకు వెంటనే మరమ్మతు పనులు చేయించాలని ఎంపీటీసీ పింగిలి రజితా శ్రీనివాస్ కోరారు. సోమవారం స్థానికంగా ఆమె మాట్లాడుతూ.. మండల కేంద్రంలోని గుంటి చెరువు, బెరడు వాన చెరువు, బంగారుకత్వ చెరువు, చిట్టిపాక చెరువు, ఆరేవాని చెరువుల తూముల వద్ద షెటర్లు, ఇనుపరాడ్‌లు విరిగిపోయాయన్నారు. దీంతో చెరువుల్లోని నీరు వృథాగా పోతున్నదని తెలిపారు. అధికారులు వెంటనే స్పందించి మరమ్మతు పనులు చేయించాలని ఇరిగేషన్ ఏఈ రూప్‌కుమార్‌కు వినతిపత్రం అందించినట్లు చెప్పారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, Smt. RAMA DEVI, W/o. LINGALA JAGAN REDDY (Old Name), My Name Changed as LINGALA RAMA DEVI (Updation Aadhar & DOB 20-05-1953), W/o. LINGALA JAGAN REDDY (New Name), (SURNAME OF HUSBAND ADDED), R/O, 2-8-263/1/9/B, Vijayapal Colony, Road Number-3, Waddepally, Hanumakonda Dist., T.S., -506370.

WANTED

jobs Apply Now!

★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-327729

WANTED FEMALE TELECALLERS

★Urgent Requirement for ICICI, HDFC Bank Personal Loans Fresher Female Tele-Callers, Vacancies: 40, Sal+Inc. etc.., Job Location: HNK, Cont: 8886188690.
NTW-5697

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

పాలిటెక్నికల్ ఫలితాల్లో పార్థసారథికి ఐదో ర్యాంకు

పార్థసారథి

మహబూబాబాద్ రూరల్, జూన్ 3: మానుకోట పట్టణానికి చెందిన ముత్యాల పార్థసారథి పాలిటెక్నికల్ ఫలితాల్లో గణిత శాస్త్ర విభాగంలో స్టేట్ 5వ ర్యాంకు సాధించాడు. పట్టణంలోని సిద్ధార్థ కాలనీకి చెందిన ముత్యాల ప్రవీణ్‌కుమార్, గీతా వాణి దంపతుల కొడుకు పార్థసారథి పదో తరగతి శ్రీ చైతన్య పాఠశాలలో చదివాడు. పాలిటెక్నికల్ పరీక్షలో 120 మార్కులకు 118 సాధించి ప్రతిభ చూపాడు. ఈ సందర్భంగా పట్టణ ప్రజలు, కుటుంబ సభ్యులు పార్థసారథిని అభినందించారు.

విద్యుదాఘాతంతో ఆవు మృతి

డోర్నకల్, జూన్ 3: విద్యుదాఘాతంతో ఆవు మృతి చెందిన ఘటన హూన్యాతండా గ్రామ పంచాయతీ పరిధిలో గోదాతండాలో సోమవారం జరిగింది. గోదాతండాకు చెందిన రైతు భూక్యా మంగీలాల్‌కు చెందిన ఆవు మేత కోసం వెళ్లి విద్యుత్ తీగకు తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. ఆవు విలువ రూ. 60వేలు ఉంటుందని, ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతు కోరాడు.

బ్యాంకు ఖాతా నుంచి రూ.3.82లక్షలు మాయం

సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు

కేసముద్రం : మండలంలోని కేసముద్రం గ్రామానికి చెందిన ఓ వ్యాపారి సైబర్ నేరగాళ్ల ఉచ్చుకు చిక్కి పెద్ద మొత్తంలో నగదు పోగొట్టుకున్నాడు. బాధితుడి కథనం ప్రకారం.. కేసముద్రం గ్రామానికి చెందిన శ్రీను అనే వ్యాపారికి ఈ నెల ఒకటిన యూనియన్ బ్యాంకు పేరుతో వాట్సాప్ మెసేజ్ రాగా, దానిని ఓపెన్ చేసి అడిగిన వివరాలన్నీ నమోదు చేశాడు. మరుసటి రోజు ఈ నెల 2న అతడి బ్యాంకు ఖాతా నుంచి రూ.3.82 లక్షలు మాయమైనట్లు మెసేజ్ రావడంతో వెంటనే తేరుకున్న శ్రీను సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

కాంగ్రెస్‌పై ప్రజల్లో వ్యతిరేకత

- పేదలకు న్యాయం చేసే పథకాలు కరువు
- బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత
- కేసీఆర్ పాలనలో ప్రతి పేదకు లబ్ధి
- మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుంది..



మహబూబాబాద్‌లోని బీఆర్ఎస్ కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న పార్టీ జిల్లా అధ్యక్షురాలు కవిత, చిత్రంలో ఎమ్మెల్సీ సత్యవతి, మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్, బిందు

మహబూబాబాద్ రూరల్, జూన్ 3 : అతి కొద్ది రోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకతాభావం ఏర్పడిందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఆమె పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌తో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. అహింసా మార్గంలో ఆంధ్రాపాలకులపై పోరాటం చేసి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని, తొలి ముఖ్యమంత్రిగా పదేళ్ల కాలంలో రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసినట్లు తెలిపారు. విద్య, వైద్యరంగానికి అధిక ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు నిరుపేదలకు సంక్షేమ ఫలాలు అందించారన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన పేరుతో ప్రజలకు సంక్షేమ పథకాలు అందించకుండా మోసం చేస్తున్నదని, ఆరు గ్యారెంటీల్లో ఏ ఒక్కటీ సరిగ్గా అమలు కావడం లేదన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి తండాలు, గూడేల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. మాజీ మంత్రి సత్యవతి మాట్లాడుతూ... పది సంవత్సరాల కేసీఆర్ పాలనలో పేదలందరికీ న్యాయం జరిగిందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సబ్బండ వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందాయని, తండాలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా మార్చి, సకల సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చి ఆరు నెలలు గడుస్తున్నా, గ్రామ పంచాయతీలకు నిధులు లేవన్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చింది కానీ, ఏ ఒక్కటీ అమలు చేయలేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నిరుపేదల సమస్యల పరిష్కారం కోసం కేసీఆర్ చేసిన బస్సుయాత్రకు ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందన్నారు. మళ్లీ ఇప్పుడు తెలంగాణ ప్రజలు కేసీఆర్‌ను కోరుకుంటున్నారని, పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా ఉండి ప్రజలను చైతన్యం చేయాలన్నారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రజల కోసం ఎన్నో పథకాలు అమలు చేసిందని, అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి పేదకు న్యాయం జరగాలంటే మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చేలా కార్యకర్తలు పని చేయాలని కోరారు. అనంతరం తెలంగాణ ఉద్యమకారులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ అంగోతు బిందు, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు, పర్కాల శ్రీనివాస్‌రెడ్డి, బీరవెల్లి భరత్‌కుమార్, తొర్రూరు జడ్పీటీసీ శ్రీనివాస్ , మహబూబ్ పాషా పాల్గొన్నారు.

మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్

ఉప్పరగూడెంలో బీఆర్ఎస్ జెండా ఆవిష్కరణలో పార్టీ నాయకులు

పెద్దవంగర, జూన్ 3: మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వంపై కొద్ది రోజుల్లోనే ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, పాలకుర్తి దేవస్థాన మాజీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో భాగంగా పెద్దవంగర, ఉప్పరగూడెం గ్రామాల్లో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పెద్దవంగరలో వారు మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రభుత్వం ప్రతి నిరుపేదకు సంక్షేమ పథకాలను అందించిందన్నారు. గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను మోసం చేసిందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వెంకన్న, సమ్మయ్య, వెంకట్‌రెడ్డి, సోమయ్య, రాము, రఘు, షర్ఫుద్దీన్, గంగాధర్‌యాదవ్, శ్రీను, భాస్కర్, బాలు, శ్రీనివాస్, లచ్చయ్య, సత్యనారాయణ, వేణుసాగర్, అనుదీప్, వెంకటేశ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యాలయంలో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న నేతలు

గాలివాన బీభత్సం

కూలిన ఇళ్లు, విరిగిపడిన చెట్లు

కేసముద్రం/కురవి, జూన్ 2 : కేసముద్రం మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ఆదివారం రాత్రి గాలివాన బీభత్సం సృష్టించింది. చాలా గ్రామాల్లో పదుల సంఖ్యలో ఇండ్లపై కప్పులు లేచిపోయాయి. చెట్లు, విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. గాలివానకు మండల కేంద్రానికి చెందిన కోడి మంగమ్మ ఇంటి పైకప్పు లేచిపోవడంతో, విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు జాటోత్ హరీశ్‌నాయక్ ఆర్థిక సాయం చేశారు. ఈదురు గాలులకు కురవి మండలంలోని రాయినిపట్నం–తట్టుపల్లి గ్రామాల మధ్య ప్రధాన రహదారిపై మూడు చెట్లు విరిగిపడ్డాయి. రాత్రి నుంచి ఉదయం వరకు వాహనాల రాకపోకలు నిలిచిపోవడంతో ప్రయాణికులు ఇబ్బందిపడ్డారు. రైతుల సాయంతో చెట్లను తొలగించారు. నేరడ శివారు చీమ్లాతండాలో మూడు సుందర్‌కు చెందిన పశువుల కొట్టం రేకులు, భూక్యా రవికి చెందిన కొట్టం రేకులు ఎగిరిపోయాయి.

కురవి: ఈదురు గాలులకు చీమ్లా తండాలో ఎగిరిపడిన రేకులు



కేసముద్రం: మంగమ్మకు ఆర్థికసాయం అందిస్తున్న బీఆర్ఎస్ నాయకుడు హరీశ్‌నాయక్

కేసముద్రం: ఇంటికన్నెలో కొట్టుకుపోయిన ఐలమ్మ ఇంటి పైకప్పు

కురవి: రాయినిపట్నం వద్ద రోడ్డుపై విరిగిపడిన చెట్టు

కేసముద్రం: గాలివానకు విరిగిపడిన ఇంటిపై రేకులు

ప్రపంచ స్థాయిలో కబడ్డీకి గుర్తింపు

మహబూబాబాద్ రూరల్, జూన్ 3 : గ్రామీణ స్థాయి నుంచి ప్రపంచ స్థాయి వరకు గుర్తింపు పొందిన క్రీడ కబడ్డీ అని జిల్లా కబడ్డీ అసోసియేషన్ నూతన గౌరవ సలహాదారుడు దొంతు యాదగిరిగౌడ్ అన్నారు. సోమవారం పట్టణంలోని పేరాల కట్టయ్య ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు జిల్లా కబడ్డీ అసోసియేషన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆయన మాట్లాడుతూ.. కబడ్డీ క్రీడ నేడు అంతర్జాతీయ స్థాయిలో కూడా ఉండడం తెలుగు రాష్ట్రాలకు గర్వకారణమన్నారు. జిల్లా అధ్యక్షుడిగా గాడిపల్లి సతీశ్, ఉపాధ్యక్షుడు మట్ల సైదులు, కార్యదర్శిగా సురేశ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఇనుగుర్తి మండల ప్రధాన కార్యదర్శిగా గణేశ్

గణేశ్

ఇనుగుర్తి, జూన్ 3 : కబడ్డీ ఇనుగుర్తి మండల అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా గాడుదుల గణేశ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు బాలుచౌహాన్ సోమవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తోట సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

రూ.2 లక్షల రుణమాఫీ చేయాలి

గార్ల, జూన్ 3: కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన హామీ మేరకు రూ.2లక్షల రుణమాఫీ చేసి, కొత్త రుణాలు అందించాలని సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు, వైస్ ఎంపీపీ కట్టెబోయిన శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఏపీజీవీ బ్యాంకు వద్ద రూ.2లక్షల రుణాలు మాఫీ చేయాలని సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టి మాట్లాడారు. వానకాలంలో రైతులకు పెట్టుబడికి రుణాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న, రాగం రమేశ్, ధరావత్ వీరన్న, గుగులోత్ బీమ్లా, రాగం కృష్ణయ్య, నగేశ్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఏపీజీవీ బ్యాంకు వద్ద ఆందోళన చేస్తున్న సీపీఐ నాయకులు

నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

కొత్తగూడ, జూన్ 3: రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ రమాదేవి, మండల వ్యవసాయాధికారి ఉదయ్ కుమార్, ఎస్సై దిలీప్ హెచ్చరించారు. సోమవారం వారు కొత్తగూడ మండలం కేంద్రంలోని విత్తన, ఎరువుల షాపులను తనిఖీ చేశారు. ఫర్టిలైజర్ షాపులకు సంబంధించిన ఎల్‌వోటీ నంబర్లు, స్టాక్, ఇతర రికార్డులను పరిశీలించారు. రైతులకు విత్తనాలు అమ్మిన వెంటనే రసీదు అందించాలన్నారు.

విత్తనాలు అందుబాటులో ఉంచాలి

నర్సింహులపేట/దంతాలపల్లి, జూన్ 3: వానకాలం సాగుకు అవసరమైన అన్ని రకాల విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచాలని ఏఐకేఎంఎస్ తొర్రూరు డివిజన్ అధ్యక్షుడు ఊడుగుల లింగన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆయన దంతాలపల్లి మండల కేంద్రంలో తహసీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం నర్సింహులపేట, దంతాలపల్లి మండల కేంద్రాల్లో మాట్లాడుతూ.. విత్తన దుకాణాదారులు రైతుల అవసరాలను ఆసరాగా తీసుకుని పత్తి విత్తనాలను బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నారని ఆరోపించారు. కొన్ని రకాల పత్తి విత్తనాలను అధిక ధరకు అమ్ముతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. వానకాలం సాగుకు కావాల్సిన అన్ని రకాల విత్తనాలను అందుబాటులో ఉంచాలని, లేకపోతే రైతులతో కలిసి ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా నాయకుడు చిర్ర యాకన్న, పీడీఎస్‌యూ నాయకుడు మనోజ్, యాకసాయిలు, సర్వణ్, కొమురయ్య, పరమేశ్వర్, పెంటయ్య, ఐలయ్య, సాయన్న, రమేశ్ పాల్గొన్నారు.

గార్ల: సమావేశంలో మాట్లాడుతున్న ఏవో రామారావు

కొత్తగూడ: షాపులో తనిఖీ చేస్తున్న అధికారులు

దంతాలపల్లి: తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న ఏఐకేఎంఎస్ నాయకులు

నాణ్యమైన విత్తనాలు విక్రయించాలి

గార్ల: దుకాణాదారులు రైతులకు నాణ్యమైన విత్తనాలు విక్రయించాలని ఏవో రామారావు సూచించారు. మండల కేంద్రంలోని వర్తక సంఘం భవనంలో ఆయన విత్తన దుకాణాదారులతో సమావేశం నిర్వహించి, మాట్లాడారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన విత్తనాలు మాత్రమే రైతులకు విక్రయించి, తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలన్నారు. అధిక ధరకు విత్తనాలు విక్రయిస్తే పీడీయాక్టు నమోదు చేస్తామని హెచ్చరించారు. విత్తనాల ధరల పట్టికను దుకాణం ఎదుట ప్రదర్శించాలని, కంపెనీ, ఇన్ వాయిస్, వివరాలు రికార్డుల్లో కచ్చితంగా పొందుపర్చాలని సూచించారు. ఎస్సై జీనత్‌కుమార్, విత్తన కంపెనీల డీలర్లు పాల్గొన్నారు.

వానకాలం సాగుకు సిద్ధం

పత్తి విత్తనాలు నాటుతున్న రైతులు

కేసముద్రం, జూన్ 2: వానకాలం సాగుకు రైతులు సిద్ధమయ్యారు. వేసవిలోనే దుక్కులు దున్ని భూములను సిద్ధం చేసుకున్న అధికారులు.., ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి పత్తి విత్తనాలు వేస్తూ బీజీబీజీగా ఉన్నారు.

35 క్వింటాళ్ల బెల్లం పట్టివేత

ఒకరి అరెస్ట్

తొర్రూరు, జూన్ 3: అక్రమంగా బెల్లం, పటిక తరలిస్తున్న ఒకరిని ఎక్సైజ్ పోలీసులు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు తొర్రూరు ఎక్సైజ్ ఎస్సై తిరుపతి సోమవారం తెలిపారు. ఎక్సైజ్ ఎస్సై కథనం ప్రకారం.. కేసముద్రం మండలంలోని కల్వల గ్రామానికి చెందిన మునుకుంట్ల నరేశ్ ఓ వాహనంలో 35 క్వింటాళ్ల బెల్లం,క్వింటాన్నర పటిక, 15 లీటర్ల గుడుంబా తరలిస్తుండగా విశ్వసనీయ సమాచారం మేరకు తొర్రూరు మండలం వెలికట్టె సమీపంలో ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. అతడిని అదుపులోకి తీసుకొని మొబైల్ ఫోన్, వాహనం స్వాధీనం చేసుకున్నారు.

పట్టుబడిన వాహనంతో నిందితున్ని చూపుతున్న ఎక్సైజ్ అధికారులు